విషయం తెలుసుకున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని, ఖమ్మంలో చికిత్స పొందుతున్న చిన్నారిని వెంటనే ప్రత్యేక వాహనంలో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. నిమ్స్‌లో బాలికను, తల్లిదండ్రులను పరామర్శించి ధైర్యం చెప్పారు. చిన్నారి భవిష్యత్తు కోసం ప్రభుత్వం తరపున రూ.5 లక్షలు బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించారు. నడుం ఆపరేషన్‌కు రూ.15 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలపగా, తక్షణమే ప్రభుత్వం నుంచి రూ.7.50 లక్షలు మంజూరు చేయించి శస్త్రచికిత్స చేయించారు. మిగిలిన రూ.7.50 లక్షలను కూడా త్వరలోనే అందిస్తామని, బాలిక కోలుకునే వరకు అయ్యే ఖర్చంతా తానే చూసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. ప్రతీరోజు తల్లిదండ్రులు, వైద్యులతో మాట్లాడుతూ చికిత్సను పర్యవేక్షిస్తున్నారు.

గోదావరి-కావేరీ అనుసంధానంపై నివేదికలు ఇవ్వండి

- తెలుగు రాష్ట్రాలకు సీడబ్ల్యూసీ లేఖ

హైదరాబాద్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ, ఏపీ మధ్య నీటి నిర్వహణ అంశాలపై చర్చించేందుకు కేంద్రం ఏర్పాటు చేసిన కమిటీ మూడో సమావేశం త్వరలోనే జరగనుంది. ఈ నేపథ్యంలో అజెండాలు పంపించాలని, అలాగే, గోదావరి--కావేరి నదుల అనుసంధానంపై తదుపరి తీసుకున్న చర్యల వివరాలపై నివేదికలు ఇవ్వాలని తెలుగు రాష్ట్రాలను కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) కోరింది. ఈ మేరకు రెండు రాష్ట్రాలకు లేఖలు పంపింది. గత సెప్టెంబరు 7న కమిటీ రెండో సమావేశం జరిగింది. గోదావరి--కావేరి నదుల అనుసంధాన ప్రాజెక్టుపై రెండు రాష్ట్రాలు ఏకాభిప్రాయానికి రావాలని ఆ సమయంలో నిర్ణయించారు. ఈ ప్రాజెక్టు అమలుపై ఏకాభిప్రాయం కుదిరితే రెండు రాష్ట్రాల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న పలు వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందని కమిటీ అభిప్రాయపడింది. కాగా, గోదావరి--కావేరి అనుసంధాన ప్రాజెక్టుకు సంబంధించి జాతీయ నీటి అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) ఇచ్చంపల్లి నుంచి 148 టీఎంసీల నీటిని మళ్లించేలా డీపీఆర్ రూపొందించినట్లు సీడబ్ల్యూసీ వెల్లడించింది.

గచ్చిబౌలి టీఎన్‌జీవో సొసైటీలో అక్రమాలు

- ఏసీబీ సమగ్ర విచారణకు ఆదేశించండి
- అనర్హులకు ప్లాట్లు కేటాయింపులు
- సీఎంకు ఎఫ్‌జీజీ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి లేఖ

హైదరాబాద్/ హైదరాబాద్ సిటీ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి (మణికొండ జాగీర్)లో టీఎన్‌జీవోల ఇళ్ల కోసం 2003లో ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 50 ఎకరాల భూమిలో చేసిన ప్లాట్లను ఎటువంటి అనుమతుల్లేకుండానే అనర్హులకు కేటాయించారని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ (ఎఫ్‌జీజీ) ఆరోపించింది. ఈ వ్యవహారంపై ఏసీబీ సమగ్ర విచారణకు ఆదేశించాలని సీఎం రేవంత్ రెడ్డికి గురువారం ఎఫ్‌జీజీ అధ్యక్షుడు ఎం.పద్మనాభ రెడ్డి లేఖ రాశారు. తుది లేఔట్‌కు హెచ్ఎండీఏ అనుమతి వచ్చే నాటికే 2011లో 622 ప్లాట్లను టీజీఎన్‌జీవో సహకార గృహ నిర్మాణ సంఘం కేటాయించిందని.. ఇందులో సొసైటీ సభ్యులు కానీ పోలీసు అధికారులు, సచివాలయంలోని సీనియర్ అధికారులు, వైద్యులున్నారని పేర్కొన్నారు. ప్లాట్ల లబ్ధిదారుల జాబితాను అందజేయాలని పలుమార్లు జిల్లా సహకార సంఘాల రిజిస్ట్రార్ కోరినా సొసైటీ అధ్యక్షుడు ఇవ్వలేదన్నారు. ప్లాట్ పొందిన ప్రతి ఒక్కరి నుంచి అభివృద్ధి పేరిట వసూలు చేసిన రూ.4 లక్షల సొమ్ము దుర్వినియోగమైనట్లు తెలుస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన నివేదిక ప్రకారం 622 ప్లాట్లకు 85 ప్లాట్లలో నిర్మాణాలు పూర్తి కాగా, 350 ప్లాట్లలో వివిధ దశల్లో నిర్మాణాలు సాగుతున్నాయని, మరో 187 ప్లాట్లు ఖాళీగా ఉన్నాయని పద్మనాభ రెడ్డి పేర్కొన్నారు. టీఎన్‌జీవో సహకార గృహ నిర్మాణ సంఘంలో అక్రమాలపై ఏసీబీ/ సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని రాష్ట్ర ప్రభుత్వానికి కలెక్టర్ రాసిన నివేదికను ఏడేళ్లుగా తొక్కి పట్టారని ఆరోపించారు. ఈ అంశంలో సహకార సంఘ కార్యవర్గ సభ్యులు, కొందరు సీనియర్ అధికారులు కుమ్మక్కై ప్రజాధనాన్ని దోచుకుంటున్నట్లు తెలుస్తోందన్నారు. 2019 నుంచి పలు దఫాలుగా కలెక్టర్ నివేదికపై తీసుకున్న చర్యలేమిటో తెలుసుకోవడానికి ఆర్టీఐ ద్వారా ఆరా తీసినా.. ఫైల్ అధికారుల మధ్య సర్క్యులేషన్‌లో ఉందంటూ ఉద్దేశపూర్వకంగా సదరు ఫైల్‌ను మాయం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. దీనిపై ఏసీబీ సమగ్ర విచారణ జరిపి.. అందుకు కారకులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్న పద్మనాభ రెడ్డి.. అనర్హులకు ఇళ్లస్థలాల కేటాయింపులను రద్దు చేయాలని కోరారు. ప్రస్తుతం ఈ భూమి విలువ రూ.2,500 కోట్లు ఉంటుందన్నారు. ఖాళీగా ఉన్న ప్లాట్లను స్వాధీనం చేసుకుని విక్రయిస్తే ప్రభుత్వ ఖజానాకు రూ.1000 కోట్ల ఆదాయం వస్తుందన్నారు.

కరువు సన్నద్ధతపై నివేదికివ్వండి

రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం



హైదరాబాద్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఎల్‌నినో కారణంగా ఏర్పడిన కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు గురువారం ఆదేశించింది. ఎల్‌నినో ప్రభావంపై జిల్లాలు, రంగాలవారీగా శాస్త్రీయ అధ్యయనం చేసేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. ఈ పిటిషన్‌పై గురువారం తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శ్యామ్‌కోషీ, జస్టిస్ చలపతిరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదిస్తూ.. ఎల్‌నినో వల్ల హైదరాబాద్, ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో తీవ్ర తాగునీటి కొరత ఏర్పడిందని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని చెప్పారు. తాగునీరు లేక వందలాది హాస్టళ్లు మూతపడుతున్నాయని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును పునరుద్ధరించకపోవటం వల్ల తాగునీటి సమస్య మరింత పెరిగిందని ఆరోపించారు. కరువుపై జిల్లాలవారీగా ప్రత్యేకాధికారులను నియమించి, పర్యవేక్షణ చేపట్టేలా ఆదేశాలివ్వాలని కోరారు. ఈ సందర్భంగా ధర్మాసనం స్పందిస్తూ.. 'ఎల్‌నినో అనేది మనుషుల వల్ల ఏర్పడ్డ పరిస్థితి కాదు. దీనికి ప్రభుత్వాన్ని తప్పుపట్టడం సరి కాదు. అయితే, ప్రభుత్వం నీటిని ఎక్కడి నుంచి ఎలా తెస్తుంది అనే అంశంతో మాకు పనిలేదు. ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉంచుతోందా లేదా ? అనేది మాత్రమే ముఖ్యం' అని వ్యాఖ్యానించింది. ఎల్‌నినో, కరువు పరిస్థితులు, తాగునీరు తదితర అంశాలపై వివరణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ తదుపరి విచారణను డిసెంబర్ 9వ తేదీకి వాయిదా వేసింది.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రమాదాలపై హైకోర్టు సీరియస్

- న్యాయవాది లేఖను సుమోటో పిల్‌గా స్వీకరణ.. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు నోటీసులు

హైదరాబాద్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ రిమ్స్ నవజాత శిశువుల వార్డులో అగ్నిప్రమాదం, వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో పైకప్పు కూలిన ఘటనలపై హైకోర్టు సుమోటో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) నమోదు చేసింది. ఈ ప్రమాదాలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కును ఉల్లంఘించడమేనని పేర్కొంటూ హైదరాబాద్‌కు చెందిన న్యాయవాది నల్లపు మణిదీప్ రాసిన లేఖను పిల్‌గా పరిశీలించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హైకోర్టుకు పంపారు. దీనిపై విచారణ చేపట్టిన తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శ్యామ్‌కోషీ, జస్టిస్ చలపతిరావులతో కూడిన ధర్మాసనం.. తదుపరి విచారణలోగా కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ఆరోగ్య శాఖలకు ఆదేశాలు జారీచేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో భద్రతా ఆడిట్, ఐసీయూల ఆధునీకరణ, బాధితులకు పరిహారం ఇవ్వాలని న్యాయవాది మణిదీప్ లేఖలో కోరారు.

రూ. 200 కోసం సుప్రీంకోర్టు వరకు వెళ్తారా?

- హైకోర్టు ఆగ్రహం.. పిటిషన్‌ను ఉపసంహరించుకున్న పిటిషనర్

హైదరాబాద్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఒక కేసులో రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు కోసం ఇరువర్గాలు సుప్రీంకోర్టు వరకు వెళ్లడాన్ని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి తప్పుబట్టారు. ఇది ఎంతవరకు సమంజసమని కక్షిదారులను ప్రశ్నించారు. ఇరుపక్షాలతో న్యాయమూర్తి మాట్లాడటంతో పిటిషన్‌ను ఉపసంహరించుకునేందుకు పిటిషనర్ అంగీకరించారు. అపోలో ఆస్పత్రిలో ఔట్ పేషెంట్‌గా వైద్యం చేయించుకునేందుకు వెళ్లిన రోగి నుంచి రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు వసూలు చేయడాన్ని సవాల్ చేస్తూ ఏపీలోని విశాఖపట్నంకు చెందిన శంకర్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదిస్తూ.. పిటిషనర్ నుంచి రూ.200 వసూలు చేయడం అక్రమం అన్నారు. ఈ సందర్భంగా రూ.200 ఫీజు కోసం ఈ న్యాయపోరాటం చేయడం అవసరమా? అని పిటిషనర్‌ను ధర్మాసనం ప్రశ్నించింది. ఈ చిన్న మొత్తానికి రాష్ట్ర వినియోగదారుల కమిషన్, జాతీయ వినియోగదారుల కమిషన్, ఆ తర్వాత సుప్రీంకోర్టు వరకు వెళ్లి తిరిగి వచ్చి మళ్లీ హైకోర్టులో వాదనలు వినిపించడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. ఆస్పత్రి కూడా రూ.200 తిరిగి చెల్లిస్తే సరిపోయేది కదా? అని ప్రశ్నించింది. ఒక వేళ రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు ఆస్పత్రుల్లో రిజిస్ట్రేషన్ ఫీజులను ప్రశ్నించాలంటే పిల్ వేసుకోవాలని సూచించింది. పిటిషన్‌ను ఉపసంహరించుకుంటామని పిటిషనర్ చెప్పడంతో అంగీకరిస్తూ విచారణను ముగించింది.

దక్షిణ కోస్తా రైల్వే
విశాఖపట్నం
మమ్మల్ని అనుసరించండి: @SCoRailway
వెబ్‌సైట్: www.scor.indianrailways.gov.in

టెండరు నం: GTL-EM-64&67-2026-27, తేదీ:11.11.2026

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ నిర్వహణ/ గుంతకల్ వారు దిగువ తెలిపిన పనుల కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

టెండరు నం: GTL-EM-64-26-27, **పని పేరు:** గుంతకల్ డివిజన్: 1. అనంతపూర్, డోన్ మరియు ధర్మవరం స్టేషన్ల వద్ద పార్సిల్ కార్యాలయ నిర్మాణం కొరకు విద్యుత్ ఏర్పాట్ల నిర్వహణ. 2. డివిజన్‌పై మొత్తం ఎలక్ట్రికల్ అసెట్స్, తగువిధంగా ఇప్రూవింగ్/రీప్లేసింగ్ ప్రస్తుత ఎర్త్‌పిట్ల ఎర్తింగ్ అరేంజ్‌మెంట్స్ యొక్క ఏర్పాట్లు. **సుమారు విలువ:** రూ. 22606761.43/-
ముగింపు తేదీ మరియు సమయం: 25.11.2026న 15:00 గం.కు

టెండరు నం: GTL-EM-67-26-27, **పని పేరు:** గుంతకల్ డివిజన్: పాకాల, అనంతపూర్, ఆదోని, మంత్రాలయం రోడ్, ధర్మవరం మరియు శ్రీకాళహస్తి రైల్వేస్టేషన్ల యొక్క ఫుట్ ఓవర్ బ్రిడ్జిలపై లిఫ్టుల ఏర్పాటు- విద్యుత్ సరఫరా ఏర్పాట్లు. **సుమారు విలువ:** రూ. 13190330.21/- **ముగింపు తేదీ మరియు సమయం: 25.11.2026న 15:00 గం.కు**

టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు **http://www.ireps.gov.in** కు లాగిన్ కాగలరు. టెండరుకు ఏదైనా సవరణ ఉంటే, ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది.
గమనిక: ఈ ఇ-టెండరులో పాల్గొనుటకు/ బిడ్ వేయుటకు టెండరుదారు చెల్లుబాటులో గల DSC (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్) కలిగి ఉండవలెను.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్వహణ/గుంతకల్

ఇ-టెండరు ప్రకటన నం.33-2026, తేదీ:11.11.2026

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఇంజనీర్/ కో-ఆర్డినేషన్/గుంతకల్ వారు దిగువ పనుల కొరకు ఇ-టెండరు కోరుచున్నారు.
ముగింపు తేదీ & సమయం: 09.12.2026న 15.00 గం.లకు

01, **టెండరు నం.** Engg-GTL-North-2175, **పని వివరణ: గుంతకల్ డివిజన్: SW-1:** KLU-GTL(UP&DN): 0.97 కి.మీ. మొత్తం పొడవు కొరకు బల్లాస్ట్ మరియు డీప్ స్క్రీనింగ్ యొక్క పిఎస్‌సి6 స్లీపర్ 1660 నం.లు./కి.మీ. రీకూప్‌మెంట్ కలుపుకొని కొత్త 60 కేజీ/ఆర్260తో ప్రస్తుత 52కేజీ/90యూటిఎస్ రైల్ సి.టి.ఆర్(పి) పూర్తి ట్రాక్ రెన్యూవల్ (ప్రైమరి) **SW-II:** GY-WADI (UP&DN), KLU-GTL(UP&DN): 52.89 కి.మీ యొక్క మొత్తం పొడవు కొరకు పిఎస్‌సి6 స్లీపర్ కొత్త 60 కేజీ/ఆర్260 రైల్‌తో ప్రస్తుత 60కేజీ/52కేజీ/90యూటిఎస్ యొక్క రైల్ రెన్యూవల్ (ప్రైమరీ) ద్వారా TRR(P). **SW-III:** GY-WADI (UP&DN): 6.90కి.మీ యొక్క మొత్తం పొడవు కొరకు బల్లాస్ట్ మరియు డీప్ స్క్రీనింగ్ యొక్క కొత్త వైడర్ స్లీపర్ స్లీపర్ 1660 నం.లు./కి.మీ. రీకూప్‌మెంట్ కలుపుకొని పై కొత్త ప్రస్తుత పిఎస్‌సి6 స్లీపర్ యొక్క స్లీపర్ రెన్యూవల్ (ప్రైమరీ) ద్వారా టిఎస్ఆర్(పి). **SW-IV:** GY-WADI (UP&DN), KLU-GTL(UP)TBR(BCM): 68.27 కి.మీ యొక్క మొత్తం పొడవు కొరకు BCM ద్వారా డీప్ స్క్రీనింగ్‌తో పాటు ట్రాక్ యొక్క బల్లాస్ట్ ద్వారా SW-V:GY-WADI (UP&DN),KLU-GTL(UP): 50.125 కి.మీ. యొక్క మొత్తం పొడవు కొరకు PSC స్లీపర్ ట్రాక్‌పై TFR (అన్ని ఫిట్టింగ్‌లు) **విలువ:** రూ. 6,51,50,848.35 **బయానా:** రూ. 13,03,000.00
ఏదైనా సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయబడుతుంది.

డివిజనల్ రైల్వే మేనేజర్/ పనులు/గుంతకల్

టెండరు ప్రకటన నం.13-Mech-MLR-FUR-R-TPTY-26 తేదీ:11.11.2026

భారత రాష్ట్రపతి తరపున **Dy.CME/CRS/TPTY** వారు పైన పేర్కొన్న ముగింపు తేదిన 17.00 గం.ల వరకు పేర్కొన్న టెండరు నం.లకు ఎదురుగా ఇ-టెండర్లు కోరుచున్నారు. బిడ్డర్లు తమ ఒరిజినల్/రివైజ్డ్ బిడ్లను ముగింపు తేదీ & సమయం వరకు మాత్రమే దాఖలు చేయవలసి ఉంటుంది. ఈ టెండరుకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించడవు. అట్టి మాన్యువల్ ఆఫర్లు స్వీకరించినవెంటనే తిరస్కరించబడును

పని వివరణ: 13-Mech-MLR-FUR-R-TPTY-26, తేదీ: 11.11.2026, దక్షిణ కోస్తా రైల్వే, క్యారేజ్ రిపేర్ షాప్ వద్ద MLR-LHB కోచ్‌ల యొక్క 50 నం.ల కొరకు ఇంటీరియర్ ఫర్నిషింగ్ పనులు. **సుమారు వ్యయం:** రూ. 31,17,92,199.87/- **బిడ్ సెక్యూరిటీ:** రూ. 62,35,900/- **పూర్తి చేయు కాలం:** 18 నెలలు. **ముగింపు తేదీ:** 03.12.2026న 17.00 గం.లకు.

వెబ్‌సైట్ వివరాలు : www.ireps.gov.in

టెండరు పూర్తి వివరాలు చూచుటకు నోటీసు బోర్డు ఉంచిన ప్రదేశం: ఛీఫ్ వర్క్‌షాప్ మేనేజర్ కార్యాలయం, క్యారేజ్ రిపేర్ షాప్, తిరుపతి

తదుపరి టెండరు నియమాలు/ వివరాల కొరకు (టెండరు డాక్యుమెంట్లలో లభించును) మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్, సవరణ కొరకు మా వెబ్‌సైట్ https://www.ireps.gov.in ను దర్శించగలరు.

డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్, క్యారేజ్ రిపేర్ షాప్/ తిరుపతి

ఇ-టెండరు ప్రకటన నం.GNT/SG/36/009, తేదీ:10.11.2026

దిగువ సంతకందారు దిగువ తెలిపిన పనుల కొరకు **02.12.2026న 16.00 గం.ల వరకు** ఇ-టెండర్లు కోరుచున్నారు.

ఐడి నం.: 009, **పని పేరు:** గుంటూరు డివిజన్‌పై ఓఎఫ్‌సి హట్స్ మరియు ఎస్ఎస్ఇ కార్యాలయాల సబ్‌డివిజన్ల యొక్క 10 ప్రదేశాల వద్ద టెలికాం నెట్‌వర్క్ సౌకర్యం మరియు ఎల్ఏఎన్ మౌలిక సదుపాయల పెంపుదల మరియు బలోపేతం చేయడం. **ప్రకటిత టెండరు విలువ:** రూ. 7,41,55,845.64, **బయానా / బిడ్ సెక్యూరిటీ:** రూ. 14,83,100.00, **టెండరు డాక్యుమెంట్ ధర:** రూ. లేదు.

1. ఒకవేళ టెండర్లు తెరిచు తేది సెలవు రోజుగా ప్రకటిస్తే, మరుసటి పని రోజున నిర్ణీత సమయంలో టెండర్లు తెరవబడతాయి.
2. ఆన్‌లైన్ ఇ-బిడ్ల దాఖలకు చివరి తేది **02.12.2026న 16.00 గం.ల వరకు.** సవివర సమాచారం కొరకు వెబ్‌సైట్ **www.ireps.gov.in** కు లాగిన్ కాగలరు.
3. ఏదేని సమాచారం / సవరణ ఇ-పోర్టల్ **www.ireps.gov.in** ద్వారా మాత్రమే తెలియజేయబడుతుంది.

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్ / గుంటూరు

బహిరంగ ఇ-టెండరు ప్రకటన నం. DRM/Works/BZA/36/2026, తేది.11.11.2026

భారత రాష్ట్రపతి తరపున, దిగువ సంతకందారు దిగువ పనుల కొరకు ఒక్కో దానికి ఎదురుగా తెలిపిన తేదీన 15.00 గం.వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.01 టెండరు నం: E-33-EAST-BZA-2026, **పని పేరు:** SW-1 విజయవాడ వద్ద ఎయిర్ కండిషనింగ్ కొత్త క్రూ లాబీ యొక్క నిర్మాణం. SW-2 BZA- BZA వద్ద GTL TTEs లో సౌకర్యాల పెంపుదల. **పూర్తి చేయాల్సిన కాలం:** 12 (పన్నెండు నెలలు), **టెండరు విలువ:** రూ. 9,28,55,744, బయానా: రూ. 18,57,100 **ముగింపు తేది:** 26.11.2026.

క్ర.సం.02 టెండరు నం: E-23-SOUTH-BZA -2026, **పని పేరు:** SW-1 నెల్లూరు వేదయపాలెం- ADEN/NLR సబ్‌డివిజన్‌లో SSE/W/NLR సెక్షన్‌లో సర్క్యులేటింగ్ ఏరియాల BT సర్ఫేస్‌కు మెరుగుదలలు. II ప్రతీ ప్లాట్‌ఫారంపై IRS టైప్ షెల్టర్ యొక్క ఏర్పాటు SW-2 ADEN/OGL సబ్‌డివిజన్ క్రింద SSE/W/KVZ సెక్షన్‌లో KVZ స్టేషన్ వద్ద ప్లాట్‌ఫారం నం. 1 మరియు ప్లాట్‌ఫారం నం. 4 & 5, 2 &3 పై COP యొక్క ఏర్పాటు మరియు విస్తరణ **పూర్తి చేయాల్సిన కాలం:** 12 (పన్నెండు నెలలు), **టెండరు విలువ:** రూ. 5,79,03,854 బయానా: రూ. 11,58,100 **ముగింపు తేది:** 02.12.2026.

క్ర.సం.03 టెండరు నం: E-24-SOUTH-BZA -2026, **పని పేరు:** GDR-BZA సెక్షన్-Sr.DEN/South/BZA అధికార పరిధి క్రింద ప్లాట్‌ఫారం షెల్టర్లపై ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు మరియు కవర్ యొక్క మరమ్మతులు, పెయింటింగ్. **పూర్తి చేయాల్సిన కాలం:** 09(తొమ్మిది నెలలు), **టెండరు విలువ:** రూ. 74,04,215 బయానా: రూ. 1,48,100 **ముగింపు తేది:** 02.12.2026.

క్ర.సం.04 టెండరు నం: E-25-SOUTH-BZA -2026, **పని పేరు:** GDR-BZA సెక్షన్ ఎయిర్ పుషింగ్ విధానం ద్వారా KVZ మరియు SVPM స్టేషన్ల మధ్యన ఎల్‌సి నం.154 @ 219/32-220/2(ట్విన్ బాక్స్) యొక్క ప్రతిపాదిత క్లోజర్ **పూర్తి చేయాల్సిన కాలం:** 12(పన్నెండు నెలలు), **టెండరు విలువ:** రూ. 4,98,88,726 బయానా: రూ. 9,97,800 **ముగింపు తేది:** 02.12.2026.

1) టెండరు నిబంధనలు / ఇతర వివరాలు అనగా పూర్తి పని పేరు వివరాలు, పైన పేర్కొన్న ఐదేతరహా పని స్వభావం, అర్హతా ప్రమాణాలు మొదలైనవి వెబ్‌సైట్ "www.ireps.gov.in" లో ప్రచురితమైన టెండరు డాక్యుమెంట్లలో లభిస్తాయి.
2) ఏదేని టెండరు కోసం ఏవేని మార్పులను/ సవరణలను గమనించడానికి టెండరు ముగింపు తేదీలోగా వెబ్‌సైట్ "www.ireps.gov.in" ను దర్శించవలసిందిగా కాగోరు టెండరుదారులకు సూచించడమైనది.
3) టెండరు ప్రకటన డివిజనల్ రైల్వే మేనేజర్ (పనులు), ద.మ రైల్వే, విజయవాడ వారి కార్యాలయంలో మరియు విజయవాడ డివిజన్‌లోని ADEN సబ్-డివిజనల్ కార్యాలయాలలో ఉన్న నోటీసు బోర్డులో కూడా ప్రదర్శితమై ఉన్నది, దానిని చూడవచ్చును.
4) ఎలాంటి కారణాలను తెలియజేయకుండానే టెండరును రద్దుచేయడానికి రైల్వే హక్కు కలిగి ఉంది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (పనులు), విజయవాడ

A544

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు దర్శించండి వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scor.indianrailways.gov.in

తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్
మెగా డెయిరీ, రావిర్యాల - 501510, ఇ-మెయిల్ ఐడి: megadairy.engg@gmail.com

టెండరు ప్రకటన

నం. 141/GM/MGD/TGDDCFL/2026 తేదీ: 12.11.2026

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ @ www.eprocurement.gov.in ద్వారా తెలంగాణ రాష్ట్రంలో దిగువ పనుల యొక్క సరఫరా, స్థాపన, పరీక్షించుట & పనిచేయించుట కొరకు అనుభవం గల మరియు పేరొందిన తయారీదారులు/సరఫరాదారులు/అధీకృత పంపిణీ దారులు/ ఏజెన్సీల నుండి సాంకేతిక సహిత వాణిజ్య టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు నం.	టెండరు వివరణ
141	రావిర్యాల,మెగా డెయిరీ వద్ద బసుంది కప్ ఫిల్లింగ్ & ప్యాకింగ్ మెషీన్ సరఫరా & స్థాపన

బిడ్ డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ ప్రారంభం: 12.11.2026న మ.3.00 గం.ల నుండి. షెడ్యూల్ ముగింపు: 27.11.2026 న సా.4.00గం.సంప్రదించు నం.9121160525
సం/- జనరల్ మేనేజర్, మెగా డెయిరీ, రావిర్యాల
DIPR RO No.13603-PP/CL/ADVT/2026-27,Dt.12.11.2026

GHMC హైదరాబాద్ మహానగర పాలక సంస్థ

ప్రకటన నం. NIQ No.Q4/EE/(ZCTO)/CIR-40/SBZ/GHMC/2026-27, తేది: 11.11.2026
పనుల పేరు: ప్రముఖ దినపత్రికలలో GHMC, SBZ, కవాడిగూడ (ట్రాన్స్‌పోర్ట్ వింగ్), కవాడిగూడ పార్కింగ్ యార్డ్ క్రింద పని చేస్తున్న వాహనాల కొరకు టైర్ల సేకరణ అనగా నాన్ SOR ఐటమ్స్ కొరకు అధీకృత డీలర్ల (JK Tyres, CEAT, Apollo, MRF వగైరాలు) నుండి సీల్డ్ కొటేషన్‌లు కోరుతూ ప్రకటన ప్రచురణ. (తదుపరి వివరాలు https://ghmc.gov.in/Tenderspage.aspx tender notifications లో చూడవచ్చును). బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది & సమయం: 12.11.2026న ఉ.11:00 గం. నుండి. బిడ్ల స్వీకరణకు చివరి తేది & సమయం: 16.11.2026న మ.03:00 గం.కు. అధికారి పేరు మరియు చిరునామా ఫోన్ నం.: O/o ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సర్కిల్-40, SBZ సికింద్రాబాద్ జోన్, సెల్: 9963833866
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/జోనల్ CTO, సర్కిల్-40, SBZ, GHMC
DIPR RO No.13574-PP/CL/ADVT/2026-27, తేదీ: 12.11.2026

hmda హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ
సూపరింటెండింగ్ ఇంజనీర్ -I వారి కార్యాలయం
ఈస్ట్ వింగ్, 7వ అంతస్తు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట, హైదరాబాద్-500038

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

దిగువ పనుల కొరకు చెల్లుబాటు అయ్యే నమోదిత కాంట్రాక్టర్ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్‌పై టెండర్లు ఆహ్వానించబడ్డాయి:

క్ర. సం	టెండరు ప్రకటన నం. & తేది	పని పేరు	టెండర్లు కోరు అధికారి:	ఆన్‌లైన్ బిడ్ల దాఖలుకు ఆఖరి తేది:
1	HMDA/DEV/SE-I/06/2026-27, తేది:12.11.2026	పైగా ప్యాలెస్ వద్ద అనెక్స్-I & II భవనాల కొరకు లిఫ్ట్ షాఫ్ట్‌లు మరియు కనెక్టింగ్ కారిడార్ల నిర్మాణం.	సూపరింటెండింగ్ ఇంజనీర్-I, HMDA.	23.11.2026న మ.03.00 గం.ల వరకు.
2	HMDA/DEV/SE-I/02/01/2026-27 (Recall), తేది:12.11.2026	మల్కాజిగిరి నియోజకవర్గం, ఆర్.కె.పురం, ముక్కిడి చెరువు వద్ద పిల్లల ఆట పరికరాలు మరియు ఓపెన్ జిమ్ పరికరాల ఏర్పాటు.		20.11.2026న మ.03.00 గం.ల వరకు.
3	HMDA/DEV/SE-I/02/04/2026-27 (Recall), తేది:12.11.2026	బేగంపేట్, IAS అసోసియేషన్ క్యాంపస్ వద్ద స్విమ్మింగ్ పూల్ ప్రాంతంలో సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసి సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేయుట, IASOI క్యాంపస్‌ను స్వయం సమృద్ధి (విద్యుత్)గా మార్చడానికి సౌర విద్యుత్ ఉత్పత్తి చేయుట.		20.11.2026న మ.03.00 గం.ల వరకు.

తదుపరి వివరాలకు **https://tender.telangana. gov.in** ను దర్శించండి.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్- I, HMDA
DIPR RO No.13619-PP/CL/ADVT/2026-27, Dt:12.11.2026

భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ
ICAR-INDIAN INSTITUTE OF MILLETS RESEARCH
గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఆన్ మిల్లెట్స్ (శ్రీ అన్నా)
రాజేంద్రనగర్, హైదరాబాద్/ Rajendra Nagar, Hyderabad-500030
ఫోన్: 040-24599310, ఫ్యాక్స్ నం: 24599300, www.millets.res.in

నియామక ప్రకటన

F. No. A-12024/5/2026-ADMIN-IIMR తేది: 12.11.2026

ICAR- భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ (శ్రీ అన్నా), రాజేంద్రనగర్, హైదరాబాద్ - 500030 వారు **"నేషనల్ మిషన్ ఆన్ హై యీల్డింగ్ సీడ్స్ (NMHYS)- స్వీట్ సోర్గమ్ ప్రాజెక్ట్"** క్రింద పూర్తిగా ఒప్పంద ప్రాతిపదికన **ఫీల్డ్/ల్యాబ్ అసిస్టెంట్ (02 ఉద్యోగాలు)** కొరకు దరఖాస్తులు కోరుతున్నారు. అర్హులైన అభ్యర్థులు **25.11.2026న లేదా ఆలోగా సా.5:00 గం.వరకు nmhysiimr@gmail.com** కు స్వీయ-ధృవీకృత సర్టిఫికెట్ల (ఒకే PDFగా) తో నిర్దేశిత ఫార్మాట్‌లో (అనుబంధం-I & II) లో తమ దరఖాస్తులు ఇమెయిల్ చేయవచ్చును. షార్ట్‌లిస్ట్ చేయబడిన అభ్యర్థులను మాత్రమే వాక్-ఇన్-ఇంటర్వ్యూకు పిలువబడును, దాని తేది మరియు సమయం తదనంతరం తెలియజేయబడుతుంది. ఈ ఉద్యోగాలు పూర్తిగా తాత్కాలికమైనవి మరియు ICAR రెగ్యులర్ నియామకానికి ఎటువంటి హామీ లేదు.

క్ర. సం.	ఉద్యోగం	దరఖాస్తుల దాఖలుకు ఆఖరి తేది మరియు సమయం
1	ఫీల్డ్/ల్యాబ్ అసిస్టెంట్ (02 ఉద్యోగాలు)	తేది:- 25.11.2026 సమయం:- సా.5:00 గం.కు

సవివర ప్రకటన మరియు దరఖాస్తు ఫారం కొరకు అధికారిక వెబ్‌సైట్ **www.millets.res.in** ను దర్శించండి.
సం/- ప్రాజెక్ట్ PI

Aster CARE HOSPITALS evercare KIMSHEALTH

ఆస్టర్ డిఎం క్వాలిటీ కేర్ లిమిటెడ్
(గతంలో ఆస్టర్ డిఎమ్ హెల్త్‌కేర్ లిమిటెడ్‌గా పిలువబడేది)
CIN:L85110TS2008PLC207383
నమోదిత కార్యాలయం: నం. 7-1-450/20, ఫ్లాట్ నం. 04, మైత్రి విహార్, సంజీవరెడ్డి నగర్, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ, భారతదేశం, 500038,
కార్పొరేట్ కార్యాలయం: బ్రిగేడ్ డెక్కన్‌హైట్స్, 20వ & 12వ అంతస్తు, నం. 42, 5వ మైల్, తుమ్మూర్ రోడ్, యశ్వంత్‌పూర్ ఇండస్ట్రియల్ ఏరియా, యశ్వంత్‌పూర్, బెంగళూరు, కర్నాటక, భారతదేశం, 560022 **ఫోన్: +91 484 6699999 ఇమెయిల్: cs@asterqualitycare.com**
వెబ్‌సైట్: www.asterqualitycare.com

పోస్టల్ బ్యాలెట్ మరియు ఇ-ఓటింగ్ సమాచార ప్రకటన

కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ('MCA') ద్వారా తమ జనరల్ సర్క్యులర్ నం. 14/2020 తేది 8 ఏప్రిల్ 2020, జనరల్ సర్క్యులర్ నం. 17/2020 తేది 13 ఏప్రిల్ 2020 ప్రకారం మరియు తదనుగుణంగా జారీ చేయబడిన తదుపరి సర్క్యులర్లు, తాజా జనరల్ సర్క్యులర్ నం. 03/2025 తేది 22 సెప్టెంబర్ 2025 (MCA సర్క్యులర్లు), ఇన్స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా ('ICSI') ద్వారా జారీచేయబడిన జనరల్ మీటింగ్‌లపై సెక్రటేరియల్ స్టాండర్డ్-2 ('SS-2'), SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 (SEBI లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) లోని రెగ్యులేషన్ 44 మరియు చట్టాల యొక్క అట్టి ఇతర వర్తించే ప్రొవిజన్లు, నియమాలు, నిబంధనలు, సర్క్యులర్లు మరియు నోటిఫికేషన్లు (ప్రస్తుతానికి అమలులో ఉన్న మరియు ఎప్పటికప్పుడు సవరించబడిన ఏవైనా చట్టబద్ధమైన మార్పులు లేదా పునఃచట్టాలతో సహా)తో చదువబడే కంపెనీల (నిర్వహణ మరియు పరిపాలన) నియమాలు, 2014లోని రూల్ 20 మరియు 22తో చదవబడే కంపెనీల చట్టం, 2013 (**"చట్టం"**)లోని సెక్షన్ 108 మరియు 110 (చట్టం) ప్రకారం ఎలక్ట్రానిక్ విధానం (" రిమోట్ ఇ-ఓటింగ్") ద్వారా మాత్రమే పోస్టల్ బ్యాలెట్ రూపంలో ఈ క్రింది ప్రత్యేక తీర్మానాల కోసం ఆస్టర్ DM క్వాలిటీ కేర్ లిమిటెడ్ (గతంలో ఆస్టర్ DM హెల్త్‌కేర్ లిమిటెడ్) ('కంపెనీ') సభ్యుల ఆమోదం కోరబడుచున్నదని ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది..

క్ర.సం.	తీర్మానం వివరణ
	ప్రత్యేక తీర్మానం
1	నాన్ ఎగ్జిక్యూటివ్ ఇండిపెండెంట్ డైరెక్టర్‌గా కుమారి నీలా భట్టాచార్జి (DIN:01912483) నియామక ఆమోదానికి

MCA సర్క్యులర్లకు అనుగుణంగా, కంపెనీ 12 నవంబర్ 2026 గురువారం రోజున వివరణాత్మక నివేదికతో పాటు ఎలక్ట్రానిక్ కాపీను తమ ఇ-మెయిల్ చిరునామాను నమోదు చేసుకున్న మరియు 06 నవంబర్ 2026 శుక్రవారం నాటికి అంటే కట్-ఆఫ్ తేదీ రోజున కంపెనీ సభ్యుల రిజిస్టర్‌లో పేర్లు ఉన్న కంపెనీ సభ్యులందరికీ పంపింది. నోటీసు కంపెనీ వెబ్‌సైట్ https://www.asterqualitycare.com/investors/shareholders-services/postal-ballot/postal-ballot-notice లో స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు అంటే BSE లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వెబ్‌సైట్‌లు వరుసగా www.bseindia.com మరియు www.nseindia.com మరియు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ ("NSDL") వెబ్‌సైట్ www.evoting.nsdl.com లో కూడా లభ్యమవుతుంది.

MCA సర్క్యులర్ల నిబంధనలకు అనుగుణంగా, పోస్టల్ బ్యాలెట్ ఫారంతో పాటు నోటీసు యొక్క భౌతిక కాపీ మరియు ప్రీ-పెయిడ్ బిజినెస్ రిప్లై ఎన్వలప్ ఈ పోస్టల్ బ్యాలెట్ సభ్యులకు పంపబడవు మరియు సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ ప్రక్రియ ద్వారా మాత్రమే ఓటు వేయగలరు. కటాఫ్ తేదీ నాటికి సభ్యుల రిజిస్టర్/ ప్రయోజనకరమైన యజమానుల జాబితాలో పేర్లు ఉన్న సభ్యులు ఇ-ఓటింగ్ నిమిత్తం పరిగణించబడతారు మరియు ఆ తేదీ నాటికి వాటాదారుల పేరున నమోదు చేయబడిన ఈక్విటీ షేర్ల చెల్లించిన విలువపై ఓటింగ్ హక్కులు లెక్కించబడతాయి. కట్-ఆఫ్ తేదీ నాటికి సభ్యుడు కాని వ్యక్తి ఈ నోటీసును సమాచార నిమిత్తం మాత్రమే పరిగణించాలి.

కంపెనీ తమ సభ్యులందరికీ ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని కల్పించడానికి NSDL సేవలను వినియోగించు కుంది. **రిమోట్ ఇ-ఓటింగ్ 13 నవంబర్ 2026, శుక్రవారం, ఉ.09:00 గం.కు (IST) ప్రారంభమ వుతుంది మరియు 12 డిసెంబర్ 2026, శనివారం సా.05:00 గం.కు (IST) ముగుస్తుంది, 12 డిసెంబర్ 2026, శనివారం సా.05:00 గం.ల తర్వాత (IST) రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ NSDL ద్వారా డిజేబుల్ చేయబడుతుందని** సభ్యులు గమనించాలని కోరడమైనది.

డీమెటీరియలైజ్డ్ విధానంలో షేర్లను కలిగి ఉన్న సభ్యులు ఇమెయిల్ చిరునామాలతో సహా తమ KYC వివరాలను సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ ("DP") నమోదు చేసుకోవాలి/ నవీకరించాలి. భౌతిక రూపంలో షేర్లను కలిగి ఉన్న సభ్యులు అవసరమైన పత్రాలతో పాటు తగినవిధంగా నింపి సంతకం చేసిన ఫారం ISR-1ను MUFG ఇన్‌టైమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, రిజిస్ట్రార్ టూ యాన్ ఇష్యూ & షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ ("RTA")కు coimbatore@in.mpms.mufg.com / dhanalakshmi.s@in.mpms.mufg.comలో దాఖలు చేయడం ద్వారా ఇమెయిల్ చిరునామాలతో సహా తమ KYC వివరాలను నమోదు చేసుకోవాలి/ నవీకరించాలి.

రిమోట్ ఇ-ఓటింగ్ ప్రక్రియపై సూచనలు, భౌతిక రూపంలో వాటాలను కలిగి ఉన్న సభ్యులు లేదా వారి ఇ-మెయిల్ చిరునామాలను నమోదు చేసుకోని రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తమ ఓటును ఎలా వేయవచ్చునో ప్రకటనలో ఇవ్వబడినవి.

ఇ-ఓటింగ్ ప్రక్రియ ద్వారా మాత్రమే పోస్టల్ బ్యాలెట్‌ను న్యాయంగా మరియు పారదర్శక విధానంలో నిర్వహించడానికి బియాండ్ కంప్లైయన్స్ కార్పొరేట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ శ్రీ రాజీవ్ బాలకృష్ణన్ గారిని డైరెక్టర్ల బోర్డు స్క్రూటినైజర్‌గా నియమించింది.

పోస్టల్ బ్యాలెట్ ఫలితాలను (స్క్రూటినైజర్ నివేదికతో పాటు) కంపెనీ ఛైర్మన్‌చే లేదా ఆయన అధికారం ఇవ్వబడిన ఎవరైనా ఇతర వ్యక్తిచే **రెండు పని రోజుల లోగా** ప్రకటించబడతాయి మరియు కంపెనీ వెబ్‌సైట్ https://www.asterqualitycare.com/ investors/ shareholders-services/postal-ballot/postal-ballot-result లో స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు అంటే BSE లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వెబ్‌సైట్‌లు వరుసగా www.bseindia.com మరియు www.nseindia.com లో మరియు ఇ-ఓటింగ్ ఏజెన్సీ వెబ్‌సైట్ www.evoting.nsdl.comలో కూడా ప్రదర్శించబడును.

రిమోట్ ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఏవైనా విచారణలు లేదా ఫిర్యాదులు ఉంటే, సభ్యులు NSDL ను evoting@nsdl.com / 022-4886 7000 లో సంప్రదించ వచ్చును లేదా NSDL అసిస్టెంట్ మేనేజర్ శ్రీ ఫల్గుణి చక్రవర్తి గారిని evoting@nsdl.com లో సంప్రదించవచ్చును.

ఆస్టర్ డిఎం క్వాలిటీ కేర్ లిమిటెడ్
(గతంలో ఆస్టర్ డిఎమ్ హెల్త్‌కేర్ లిమిటెడ్) తరపున
సం/-
ప్రదేశం: బెంగళూరు హేమిష్ పురుషోత్తం
తేది: 12 నవంబర్ 2026 కంపెనీ సెక్రటరీ మరియు కాంప్లియన్స్ ఆఫీసర్

జిల్లా కలెక్టర్ కార్యాలయం :: యాదాద్రి భువనగిరి జిల్లా

Lr.No.A/3433/2026 **టెండరు ప్రకటన** తేది: 12.11.2026

పేరొందిన ప్రచురణకర్తలు, అధీకృత పంపిణీదారులు మరియు ప్రామాణిక సరఫరాదారులకు తెలియజేయునది ఏమనగా, హై క్వాలిటీ కోచింగ్ స్టడీ మెటీరియల్ సేకరణ మరియు సరఫరా కొరకు అర్హత మరియు అనుభవంగల ప్రచురణకర్తలు, అధీకృత పంపిణీదారులు మరియు ప్రామాణిక సరఫరా దారుల నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం, యాదాద్రి భువనగిరి జిల్లా వారు సీల్డ్ టెండర్లు కోరుచున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో KGBVs మరియు TG మోడల్ స్కూల్స్‌లోని ప్రతిభావంతులైన ఇంటర్మీడియట్ విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని, (JEE & NEET) వంటి పోటీ పరీక్షల కోసం అందించే ప్రత్యేక శిక్షణలో ఈ మెటీరియల్స్ వినియోగించబడతాయి. సూచనలు, నియమనిబంధనల ప్రకారం ఆసక్తి గల ప్రచురణకర్తలు, అధీకృత పంపిణీదారులు మరియు ప్రామాణిక సరఫరాదారుల నుండి సీల్డ్ టెండర్లు దాఖలు చేయవలసిందిగా అభ్యర్థించడమైనది. టెండరు దరఖాస్తు ఫారం, నియమనిబంధనలు యాదాద్రి భువనగిరి జిల్లా వెబ్‌సైట్ **(https://yadadri.telangana.gov.in)** లో లభించును మరియు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. మరిన్ని వివరాల కొరకు సంప్రదించండి: ఇ-డిస్ట్రిక్ట్, మేనేజర్, యాదాద్రి భువనగిరి, **మొబైల్ నం. 7995016042, టెండర్ల దాఖలుకు తేది:** 13.11.2026న ఉ.11.00 గం.నుండి 17.11.2026న సా.04.00 గం.వరకు, (కార్యాలయ వేళలో) **టెండర్ల దాఖలు ప్రదేశం:** జిల్లా కలెక్టర్ కార్యాలయం, యాదాద్రి భువనగిరి జిల్లా. **టెండర్లు తెరచు తేది మరియు సమయం:** 17.11.2026న సా.5.00 గం.కు.

సం/-అదనపు కలెక్టర్ (రెవెన్యూ) & ఛైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ
జిల్లా కలెక్టర్ కార్యాలయం, యాదాద్రి భువనగిరి జిల్లా
DIPR RO No.13618-PP/CL/ADVT/2026-27, Dt:12.11.2026

సైబరాబాద్ నగరపాలక సంస్థ
సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం , కూకట్‌పల్లి జోన్, CMC

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

NIT No.31/SE/KPZ/CMC/2026-27 తేది: 12.11.2026

పని పేరు: (జంక్షన్ మెరుగుదల-01 పని) **అంచనా మొత్తం/ECV :** రూ. 160.00 లక్షలు. **బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది & సమయం:** 13.11.2026న సా.04.00 గం.కు, **బిడ్ల స్వీకరణకు ఆఖరి తేది & సమయం:** 16.11.2026న సా.04.00 గం.కు, **అధికారి పేరు, చిరునామా & సెల్ నం:** SE/KPZ, CMC, 7075965051.

పని పేరు: (బాక్స్ డ్రెయిన్-01 పని) **అంచనా మొత్తం/ECV :** రూ. 300.00 లక్షలు. **బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది & సమయం:** 13.11.2026న సా.04.00 గం.కు, **బిడ్ల స్వీకరణకు ఆఖరి తేది & సమయం:** 20.11.2026న సా.04.00 గం.కు, **అధికారి పేరు, చిరునామా & సెల్ నం:** SE/KPZ, CMC, 7075965051.

పని పేరు: (శ్మశానవాటిక -01 పని) **అంచనా మొత్తం/ECV :** రూ. 280.00 లక్షలు. **బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది & సమయం:** 16.11.2026న సా.04.00 గం.కు, **బిడ్ల స్వీకరణకు ఆఖరి తేది & సమయం:** 30.11.2026న సా.04.00 గం.కు, **అధికారి పేరు, చిరునామా & సెల్ నం:** SE/KPZ, CMC, 7075965051. **సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, కూకట్‌పల్లి జోన్, CMC**
DIPR RO No.13590-PP/CL/ADVT/2026-27, Dt:12.11.2026